31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం,ఆగస్టు 29 , 2026 పేజీలు : 8

## సీఎంకు రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. అంతకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని

-మిగతా 2లో

## పట్టా భూమి కబ్జా యత్నం

- ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్న వైనం
- మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డిపై ఆరోపణలు
- న్యాయం చేయాలని జగిత్యాల ఎస్పీకి బాధిత రైతు వేడుకోలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 27:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో ఓ రైతు పట్టా భూమి కబ్జాకు గురవుతోంది. రామోజీపేట గ్రామానికి చెందిన రెబ్బాసు రవి అనే రైతుకు చెందిన సర్వే నంబర్ 178/114 లోని పట్టా భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా ఎస్పీ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం తనకు రామోజీపేటలో పట్టా భూమి ఉందని, తమ భూమి పక్కన ఎలాంటి భూమి లేని పదాల వెంకటాచారి, ము కుందం అనే వ్యక్తులు రాజకీయ పలుకు బడి, అధికార అండతో తన భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు. తన పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా చిత్రీకరించేందుకు తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, అధి కారుల విధులకు ఆటంకం కలిగిస్తున్నా రని ఆరోపించారు. ఇటీవల పదాల వెంకటాచారి, అతని భార్య వీణ తమ పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ తో భూమిని ధ్వంసం చేశారని వాపోయారు. ఈ విషయంపై న్యాయం కోసం మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు వెళితే ఎస్ఐ శ్రీధర్ రెడ్డి న్యాయం చేయకపోగా, కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ తమనే బెదిరించి పంపించారని సంచలన ఆరోపణ చేశారు. తనకు,

-మిగతా 2లో




## రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ--సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు గ్రామాల రీ--సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ--సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ--సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రీ--సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు. భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం

-మిగతా 2లో

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28:** జగిత్యాల జిల్లాలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాలకు చెందిన సోదరీమణులు తమ సోదరుల ఇళ్లకు చేరుకొని సాంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు జిల్లావ్యాప్తంగా సందడిగా సాగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలు కుటుంబ సమేతంగా ప్రముఖ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో జగిత్యాల పట్టణంలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించడంతో నిర్వాహకులు ప్రత్యేక -మిగతా 2లో





## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### సంకెనపెల్లిలో నూతన జిపి భవనం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి

**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 28 :** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపెల్లి నూతన గ్రామపంచాయితీ భవనాన్ని శుక్రవారం మంత్రి ప్రారంభిం చారు. మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సుమారు రూ.20 లక్ష ల వ్యయంతో ఈ -మిగతా 2లో





## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత



**మొదటి పేజీ తరువాయి....**పంచాయతీ భవనాన్ని నిర్మించారు.పంచాయతీ భవనాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతోపాటు, గ్రామ పాలన ను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహద పడతాయన్నారు. ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు సద్వినియోగం చేసు కుంటూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సంకెనపెల్లి గ్రామ అభివృద్ధికి అవస రమైన పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిం చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరుపాక పూజ, వార్డు సభ్యులు స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎంకు రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

**మొదటి పేజీ తరువాయి....**ప్రార్థించారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటు ంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.



# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**మొదటి పేజీ తరువాయి....**
ఏర్పాట్లు చేశారు.

**జీవన్ రెడ్డి నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు...**

జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి నివాసంలో శు క్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని జీవన్ రెడ్డికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన నివాసానికి వచ్చిన మహిళలు, చిన్నారులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

**అర్వింద్ ధర్మపురికి రాఖీ కట్టిన డాక్టర్. బోగ శ్రావణి....**



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురిని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి హైదరాబాద్లోని ఆయన నివాసంలో ఆత్మీయంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా రాఖీ కట్టి, అర్వింద్ ధర్మపురికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని విజయాలు కలగాలని డా. భోగ శ్రావణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, సింగం పద్మ, గడ్డల లక్ష్మి, సోమలక్ష్మి పాల్గొన్నారు.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డికి రాఖీ కట్టిన కౌన్సిలర్ లావణ్య.....**



జగిత్యాల పట్టణంలోని 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య- మహేష్ దంపతులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య మాజీ మంత్రి జీవన్ రెడ్డికి రాఖీ అలంకరించి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# రీ-సర్వేను పకడ్బందీగా...

**మొదటి పేజీ తరువాయి....**
సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. రీ--సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ--సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో రీ--సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు--రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత, ఫారెస్ట్ , ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ జిల్లా అధికారులు , రెవెన్యూ మరియు సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా రాఖీ వేడుకలు








### -ఆత్మీయ.. అనుబంధం అన్నాదమ్ముళ్లు.. అక్కాచెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ
### -నేను నీకు రక్షా.. నువ్వు నాకు రక్షా

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 28 :** ఆత్మీయ.. అనుబంధం అన్నాదమ్ముళ్లు.. అక్కాచెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ నేను నీకు రక్షా.. నువ్వు నాకు రక్షా అనే నానుడితో ఒకరికొకరు ప్రేమానురాగాలను పంచుకు నే పండుగ వేడుకలను శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలో వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు, సుదూర ప్రాంతాల నుంచి సైతం వచ్చి అన్నాతమ్ముళ్లకు రాఖీలు కట్టి మధురమైన తీపిని పంచారు.తెలంగాణ సంస్కృతి ప్రజలతోపాటు పలువురు రాజకీయ నేతలు, అధికారులు సైతం వేడుకల్లో పాలుపంచుకొన్నారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కు నారాయణపూర్ లో సర్పంచ్ దొమ్మాటి నరసయ్యకు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డికి సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణ రెడ్డికి స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు కు ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డికి , సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి కి ఎదురుగట్ల ముత్తయ్య గౌడ్ కు కాసు శ్రీనివాస్ రాజు బుగ్గ కృష్ణ మూర్తి శర్మ , శ్యామంతుల అనిల్ కు కట్టెల బాబు కు బిజెపి నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి, మాలోత్ కిరణ్ నాయక్ లకు ఆయన సోదరిమనులు అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి పార్టీల మహిళల నాయకురాళ్ళు రాఖీ కట్టారు. స్వీట్లు తినిపించారు.రాఖీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సందర్భంగా వారు మహిళలకు కట్న కానుకలు ఇచ్చి అభినందించారు వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన రాఖీ స్టాళ్లలో వ్యాపారులు రాఖీలను అధిక ధరలకు విక్రయించినట్లు వివిధ గ్రామాల మహిళలు ఆరోపించారు కాగా, వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోయాయి. బస్సుల్లో రద్దీ అధికంగా ఉండడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు.



## రాఖీ పండుగకు ప్రత్యేక బస్సులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ బస్సులు నడుపుతున్నామని కరీంనగర్ ఆర్టిసి రీజినల్ మేనేజర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్లో ఆయన అధికారులతో కలసి ప్రయాణికుల రద్దీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టిసి ఆధ్వర్యంలో 5వేల ప్రత్యేక బస్సులను వివిధ రూట్లలో నడుపుతున్నామని తెలిపారు. ప్రజలు ఆర్టిసి బస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, ప్రైవేట్ వాహనాలల్లో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. అనంతరం జగిత్యాల ఆర్టిసి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రమేష్, ట్రాఫిక్ కంట్రోలర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జంధ్యాల పౌర్ణమి గాయత్రి హోమం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 28 :** శ్రావణ జంధ్యాల పౌర్ణమి రాఖీ బంధన్ సందర్భంగా శుక్రవారం జగిత్యాల గాయత్రి జ్ఞాన మందిర్ లో మహా గాయత్రి వరుణ యజ్ఞం నిర్వహించారు. ప్రపంచ శాంతి కొరకు. గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో ప్రతి పౌర్ణమి,అమావాస్య సందర్భంగా నిర్వహించబడుతున్న గాయత్రి యజ్ఞం, జంధ్యాల పౌర్ణమి సందర్భంగా గాయత్రీ పరివార్ సభ్యులు భక్తులు జంధ్యాలను మార్చుకొని కొత్త జంధ్యాలను వేసుకున్నారు. పరివార్ ప్రతినిధి కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కనపర్తి నాగభూషణం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదం గావించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, మంచి గంగారాం, పోచమ్మల సంపత్ , మండలూజు భాస్కర్, గడ్డమీది గంగాధర్, లంబ తిరుపతి, కనికరం లచ్చన్న, గణపతి నాగభూషణం, చలిగాలి శంకర్ , కొమురవెల్లి లక్ష్మి, గంగ లక్ష్మి, రమ, వడ్లూరి లక్ష్మీనారాయణ భక్తులు పాల్గొన్నారు. విజయవంతం గావించారు.

# హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అరెస్టు

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఆగస్టు 28 :** కోరుట్ల పట్టణంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో క్యాషియర్‌పై దాడి చేసి హత్యకు ప్రయత్నించిన కేసులో రౌడీషీటర్‌ను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బింగి అలియాస్ బంగి నగేష్ (24) ఈ ఘటనకు పాల్పడ్డాడు. ఈ నెల 27వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో మనీబార్ అండ్ రెస్టారెంట్‌లో బీర్ ఇవ్వాలని క్యాషియర్‌ను నిందితుడు దుర్భాషలాడాడు. దీనిపై క్యాషియర్ ప్రశ్నించడంతో నిందితుడు తన చేతికి ఉన్న స్టీల్ కడియంతో అతని ముఖంపై దాడి చేసి గాయపరిచాడు. అనంతరం బీర్ బాటిల్‌తో తలపై కొట్టేందుకు ప్రయత్నించగా బాధితుడు తప్పించుకున్నాడు. ఈ ఘటనను ప్రత్యక్ష సాక్షులు గమనించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీసులు




హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు నగేష్‌ను ఆగస్టు 28న కోరుట్లలో అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి దాడికి ఉపయోగించిన స్టీల్ కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. నిందితుడిపై గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్న నేపథ్యంలో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో అతనిపై రౌడీషీట్ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు**

రౌడీషీటర్లు, నేరస్తులు, ప్రజలను బెదిరిస్తూ అక్రమాలకు పాల్పడే వ్యక్తులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల పోలీసులు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం, గొడవలు సృష్టించడం, అక్రమంగా మద్యం లేదా ఇతర వస్తువులు తీసుకోవడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. రౌడీషీటర్లు ఎవరైనా నేరాలకు పాల్పడితే వెంటనే కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతామని పేర్కొన్నారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కోరుట్ల ఎంఐఎం పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుంది

**-ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు: ఎంఏ రఫీ**

**-కోరుట్ల వార్డు నంబర్ 2 హాజీపూర్‌లో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ**

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 28 :** కోరుట్ల పట్టణంలోని 2వ వార్డు హాజీపూర్‌లో ఎస్ఐఆర్ సర్వేకు సంబంధించిన నోటీసుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు బూత్ లెవెల్ ఏజెంట్ ఎంఏ రఫీ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఏ రఫీ మాట్లాడుతూ ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా నోటీసులు అందిన ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. తమ వద్ద ఉన్న సరైన ధ్రువపత్రాలను సమర్పించడం ద్వారా ఓటు హక్కును



కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో ఎంఐఎం పార్టీ ప్రజలకు అండగా నిలిచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. సవరణ ఓటరు జాబితాలో ఎవరి పేరు నమోదు కాలేదన్న కారణంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కోసం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రఫీ పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి పార్టీ తరపున అనుభవజ్ఞులైన అడ్వకేట్లు ఎస్ఐఆర్ నిపుణుల సలహాలతో కోరుట్ల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తనను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ నంబర్లు 139, 140, 144లకు చెందిన బూత్ లెవెల్ అధికారులు పి.పద్మ, సీహెచ్. పుష్పలత, పి. రమాదేవి ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రజలకు నోటీసులు అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు వార్డు కౌన్సిలర్ భర్త ఎంఏ వాసిద్, బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ వాసిఖ్ ఉర్ రహ్మాన్, వార్డు ఆఫీసర్ మహమ్మద్ అతిఖ్ పాల్గొన్నారు.



# పీఆర్ టీయు టీఎస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**-మండల అధ్యక్షుడిగా జె.ఎన్. అశోక్,ప్రధాన కార్యదర్శిగా వి. వెంకటేశ్వరరావు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పీఆర్‌టీయు టీఎస్ శాఖ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మన చిన్నయ్య, జిల్లా అసోసియేట్ కార్యదర్శి శ్రీధర్ కుమార్, కొరుట్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాజిద్, శేఖర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. వారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడిగా జె.ఎన్. అశోక్, ప్రధాన కార్యదర్శిగా వి. వెంకటేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం లో అసోసియేట్ అధ్యక్షుడిగా తిరుపతి నాయక్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా ఎం. కవిత ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్, కొత్తూరి రాజ్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా యాస్మిన్, గంగామణి, కార్యదర్శులుగా విశాల్, రంజిత్,



మహిళా కార్యదర్శులుగా గిరిజ, రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనతరం ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తో పాటు పీఆర్‌టీయూ–టీఎస్ మండల శాఖను మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కోరుట్ల రైల్వే అభివృద్ధిపై ప్రజల డిమాండ్లు

**-కోరుట్ల రైల్వే స్టేషన్‌లో డీఆర్ఎం పరిశీలన**

**-రైలు సౌకర్యాలు పెంచాలని ప్రజల విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 28 :** నిజామాబాద్--పెద్దపల్లి రైల్వే లైన్ పరిశీలనలో భాగంగా డీఆర్ఎం శుక్రవారం కోరుట్ల రైల్వే స్టేషన్‌ను సందర్శించి ట్రాక్ పాయింట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కోరుట్ల ప్రజలు రైల్వే సౌకర్యాల అభివృద్ధికి సంబంధించిన పలు డిమాండ్లు ప్రతిపాదనలను డీఆర్ఎంకు అందజేశారు. పట్టణం మధ్యలో ప్రజలకు ఇబ్బందిగా మారిన కంకర లోడింగ్ పాయింట్‌ను మరో ప్రాంతానికి తరలించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రహదారిని తారు రోడ్డుగా అభివృద్ధి చేయడంతో పాటు కోరుట్ల బస్టాండ్ నుంచి రైల్వే కాంపౌండ్ వాల్ వెంట మరో రహదారిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాజీపేట లేదా కరీంనగర్ నుంచి ముంబైకి కోరుట్ల, ఆర్మూర్, నిజామాబాద్ మీదుగా వారానికి రెండుసార్లు (బై-వీక్లీ) రైలు నడపాలని డిమాండ్ చేశారు. కోరుట్ల రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.వరంగల్-నిజామాబాద్ మధ్య ప్రతిరోజూ రెండు మెమూ రైలు ట్రిప్పులు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉదయం వరంగల్ నుంచి నిజామాబాద్‌కు సాయంత్రం నిజామాబాద్ నుంచి వరంగల్‌కు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.నిజామాబాద్-వరంగల్ మార్గంలో ప్రస్తుతం 100కు పైగా బస్సు సర్వీసులు నడుస్తున్నాయని ఈ మార్గంలో రైలు సేవలు అందుబాటులోకి వస్తే విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులు ఇతర ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ప్రజలు తెలిపారు. కోరుట్ల రైల్వే స్టేషన్ అభివృద్ధితో పాటు అదనపు రైలు సౌకర్యాలు కల్పించాలని వారు డీఆర్ఎంను కోరారు.



# దక్షిణవాహిని తీరాన వైదిక శోభ...

**-విశ్వవ్యాప్త వైదిక వైభవం తరాలు మారినా తెగని తంతువు..... దేశ విదేశాల్లో ఉపాకర్మ పర్వం**

**-వైభవంగా యజ్ఞోపవీత ధారణలు... దేశ విదేశాల్లో సంప్రదాయ ఆచరణలు**



**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

"గాయత్ర్యాః పరం మంత్రం న మాతుః పరదైవతమ్" అనే ఆర్యోక్తి భారతీయ సనాతన వైదిక జీవన విధానంలోని రెండు అత్యున్నత సార్వకాలిక విలువలను లోకానికి చాటిచెబుతోంది. జగత్తులో కంటికి కనిపించే ప్రత్యక్ష దైవమైన తల్లిని మించిన పవిత్రత, మానవ మేధస్సును సన్మార్గంలో నడిపించే గాయత్రీ మహామంత్రాన్ని మించిన దివ్యశక్తి మరొకటి లేదనేది ఈ వచన సారాంశం. ఋగ్వేద తృతీయ మండలంలోని దివ్య సావిత్రీ మంత్రమైన "ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్" అనే మంత్రం ఇరవై నాలుగు అక్షరాల శక్తిపుంజంగా విరాజిల్లుతోంది. "గయాన్ త్రాయతే ఇతి గాయత్రీ" అనే నిరుక్త వ్యాఖ్యానం ప్రకారం 'గయ' అనగా ప్రాణాలని, 'త్రాయతే' అనగా సంరక్షించేదని అర్థం; జీవుడి ప్రాణశక్తిని, అంతఃకరణ ప్రవృత్తిని, వివేకాన్ని రక్షించి సత్యమార్గం వైపు నడిపించే మహోన్నత జ్ఞాన దీపికే గాయత్రి. ఈ ఇరవై నాలుగు అక్షరాలు కేవలం వర్ణసముదాయం మాత్రమే కాక, చతుర్వింశతి తత్వాలకు, ఇరవైనాలుగు దివ్యశక్తి రూపాలకు సంకేతాలుగా భాసిస్తున్నాయి. ఆదికావ్యమైన వాల్మీకి రామాయణంలోని 24,000 శ్లోకాలు కూడా ప్రతి వేయి శ్లోకాలకు గాయత్రీ మంత్రంలోని ఒక్కొక్క బీజాక్షరంతోనే ప్రారంభ మవుతాయనే సంప్రదాయ విశ్వాసం భారతీయ వాఙ్మయంలో ఈ మంత్రానికున్న అనితరసాధ్యమైన స్థానాన్ని నిరూపిస్తోంది.షోడశ సంస్కారాల పరంపరలో విద్యారంభానికి, జ్ఞానాన్వేషణకు ద్వారబంధమైన ఉపనయన సంస్కారంలో యజ్ఞోపవీతానికి పరమ పవిత్రమైన స్థానముంది. వ్యవహారికంలో 'జంధ్యం'గా పిలిచే ఈ బ్రహ్మసూత్రం శరీరానికి అలంకరించే కేవలం మూడు దారాల పోగు కాదు; అది సత్యం, ఆత్మశుద్ధి, బ్రహ్మచర్యం, నిరంతర కర్తవ్యపాలనలకు దర్పణం. "యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ । ఆయుష్యమగ్రం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః" అనే వేదోక్తం దీని పవిత్రతను నినదిస్తుంది. బ్రహ్మముడితో ముడిపడిన యజ్ఞోపవీతం లోని తొమ్మిది దారపు పోగులు నవదేవతలకు, అందులోని ప్రధానమైన మూడు పోగులు సమస్త మానవాళి తప్పక తీర్చుకోవలసిన దేవఋణం, పితృఋణం, ఋషిఋణాలకు ప్రతీకలు. సృష్టి స్థితి లయకారకులైన త్రిమూర్తులకు, త్రిగుణాలైన సత్వ రజస్తమో గుణాల నియంత్రణకు, జ్ఞాన-కర్మ-భక్తి యోగాల సమన్వయానికి ఇది జీవన చిహ్నం. ఉపనయనానంతరం సంధ్యావందనం, వేదాధ్యయనం, గాయత్రీ ఉపాసన, నిత్య పంచమహాయజ్ఞాల నిర్వహణ ద్వారా సమాజం పట్ల, పితృదేవతల పట్ల, గురుపరంపర పట్ల తమకున్న గురుతర బాధ్యతలను నిర్వర్తించడమే యజ్ఞోపవీత ధారణ వెనుక ఉన్న అసలైన ఆధ్యాత్మిక అంతరార్థం.వర్షరుతువు పరవళ్ళు తొక్కే శ్రావణ పౌర్ణమి నాడే వైదిక సంస్కృతిలో అత్యంత విశిష్టమైన ఉపాకర్మ మహోత్సవం ఘనంగా నిర్వహించ బడుతుంది. 'ఉపాకర్మ' అనగా అధ్యయనాన్ని ప్రారంభించడం లేదా పునఃప్రారంభించడం అని భావం. ప్రాచీన కాలంలో వర్షాకాలంలో నాలుగు నెలల పాటు వేదాధ్యయనాన్ని ఆరంభించే ఆచారమే నేటికీ ఉపాకర్మగా కొనసాగుతోంది. గడిచిన సంవత్సర కాలంలో వేదాధ్యయనంలో గానీ, సంధ్యావందనాది నిత్య కర్మలలో గానీ తెలియక దొర్లిన లోపాలను ప్రక్షాళన చేసుకునే 'కామోకార్షీన్మన్యురకార్షీత్' ప్రాయశ్చిత్త సంకల్పం, విఘ్నేశ్వరార్చన, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, సప్తర్షుల పూజ, బ్రహ్మయజ్ఞం, సమంత్రక నూతన యజ్ఞోపవీత ధారణ, హోమాగ్ని సంస్కారాలు ఈ పర్వదినాన శాస్త్రోక్తంగా సాగుతాయి. వేదశాఖలు, ప్రాంతీయ పంచాంగ సంప్రదాయాలను బట్టి యజుర్వేదోపాకర్మ, ఋగ్వేదోపాకర్మలు నిర్దిష్ట తిథి నక్షత్రాల ఆధారంగా ఆచరించ బడతాయి.తెలంగాణ గడ్డపై దక్షిణకాశీగా ప్రసిద్ధి ధర్మపురి పుణ్యక్షేత్రంలో శ్రావణ పౌర్ణమి వేళ వైదిక సంస్కారాలు అత్యంత వైభవోపేతంగా వెల్లివిరుస్తాయి. సాక్షాత్తు స్వచ్ఛంగా 'దక్షిణవాహిని'గా మలపు తిరిగి ప్రవహించే పవిత్ర గోదావరి నదీ తీరాన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరిగే సామూహిక యజ్ఞోపవీత ధారణలు ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంటాయి. భారత జనగణన చారిత్రక నివేదికల్లోనూ, పింగళి సూరన, మడికె సింగన వంటి ప్రాచీన ప్రసిద్ధ ప్రబంధ కవుల రచనల్లోనూ ధర్మపురి సంస్కృత విద్యాపీఠంగా, వైదిక విద్వజ్జన నిలయంగా లిఖించబడింది. ఐదు వందలకు పైగా సనాతన విప్ర కుటుంబాలు తరతరాలుగా వేదాధ్యయనం, నిత్య సంధ్యావందనం, పౌరోహిత్యం, శాస్త్ర చర్చలను సజీవంగా కాపాడుకుంటూ వస్తున్న ఈ నేల వైదిక సంస్కృతికి నిలువుటద్దం. ధర్మ పురి క్షేత్రంలో బ్రాహ్మణ సంఘంలో, వివిధ విప్ర గృహాలలో యజ్ఞోప వీత ధారణలు ఘటసారు. అలాగే మార్కండేయ మందిరంలో... పద్మశాలి కుల బంధువులు ఉపాకర్మ నిర్వహించారు.అదే శ్రావణ పూర్ణిమ నాడు వెల్లివిరిసే రక్షాబంధనం కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధం, రాఖీ కట్టే రక్తసంబంధాల పరిధి మాత్రమే కాక, విశ్వమానవ రక్షణను, సమాజ సంక్షేమాన్ని ఆకాంక్షించే రక్షాసూత్ర ధారణగా అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ పొందుతోంది. ఆధునిక ప్రపంచీకరణ నేపథ్యంలో భారతదేశంలోని మహానగరాలైన హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీల నుంచి మొదలుకొని సుదూర అమెరికా, యూరప్, కెనడా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాల వరకు స్థిరపడిన ప్రవాస భారతీయులు తమ సంస్కృతీ మూలాలను విస్మరించకుండా ఈ పర్వదినాన్ని అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. పరదేశాల్లో జన్మించి పెరుగుతున్న భావితరాలకు సనాతన ధర్మ ఔన్నత్యాన్ని, మంత్రోచ్చారణల ప్రాధాన్యతను, వేద సంస్కారాలను పంచుతూ కుటుంబాలను ఒక్కొక్క సంస్కార పాఠశాలలుగా తీర్చిదిద్దు తున్నారు. "ధర్మో రక్షతి రక్షితః" అనే శాశ్వత సత్యం కేవలం ప్రవచనాలకు పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక యుగపు వేగంలోనూ మానవీయ విలువలు, గురుశిష్య పరంపర, ప్రకృతి పట్ల కృతజ్ఞత, ఆత్మనిగ్రహం వంటి మహోన్నత సూత్రాలను తరతరాలకు అందిస్తూ సంస్కృతిని అక్షుణ్ణంగా నిలబెట్టడమే ఈ యజ్ఞోపవీత ధారణల అసలైన అంతస్సూత్రం.

## సీనియర్ సిటీజెన్స్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**-తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 28 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 12 మంది నిరుపేద వృద్ధ మహిళలు అసోసియేషన్ ప్రతినిధులకు రాఖీలు కట్టగా వారి కుటుంబాలకు నూతన వస్త్రాలు అసోసియేషన్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథము ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డి. యాకూబ్, సత్యనారాయణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందము, ఎం. డి. ఎక్ బా ల్, సయ్యద్ యూసుఫ్, బి. రాజేశ్వర్, సింగం బాస్కర్,పుప్పాల నర్సింగా రావు,మానాల కిషన్,కుంటాల



కిషన,గంగము జలజ,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపల్లె సర్పంచును సన్మానించిన నరహరి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 28 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన పనికి పండ్ల నరహరి ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ లను హైదరాబాదులో ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతిలో బీసీ టైమ్స్ మరియు పి నరహరి ఆధ్వర్యంలో బీసీల పోరుబాట పుస్తకం టు ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడ్డ 165 మంది పద్మశాలి సర్పంచుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవులు ఐఏఎస్ తొలివెలుగు రఘు ఆర్కే నాయుడు తదితరులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మమ్మల్ని సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిద్దిపల్లి సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

## దారం కాదు అనుబంధాల బంధం

**-ఘనంగా రాఖీ వేడుకలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 28 :** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ కమాన్ పూర్ మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్దిపల్లె తదితర గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చి ఆయా గ్రామాల్లోని తమ సోదరులకు రాఖీలు కట్టారు. దీంతో సోదరులు తమ చెల్లెలకు అక్కలకు దక్షిణ సమర్పించారు. దీంతోపాటు గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. అలాగే తమ తమ బంధువుల సోదరుల గ్రామానికి వెళ్లేందుకు బస్సులు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీ ఓ ప్రియాంక, ఎంపీ ఓ సౌమ్య, గిదవార్ ప్రవంతి, సర్పంచులు పల్లె మాధవి నారాయణ, బంగారు కళ్యాణి మహేష్, పోల్ దాసరి వనిత సాయికుమార్, తదితరులు తమ సోదరులకు రాఖీలు కట్టారు.

## కాశీ విశ్వనాథ ఆలయంలో వైభవంగా మహా రుద్రాభిషేకం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగస్టు, 28 :** ఈరోజు పౌర్ణమి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని 15వ రోజు మహా రుద్రాభిషేకము ను వైభవంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి ఈ ఆలయంలో పల్లకి సేవలో భాగంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లింగన్న, దార్ల.రాజేశ్వర్, మాజీ దేవరకోట డైరెక్టర్ రవి, లక్ష్మణ్ , పోశెట్టి మరియు వార్డ్ సభ్యులు వార్డ్, మహిళలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు మరియు పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమెడ శ్రీధర్ . మాజీ దేవరకోట చైర్మన్, పుర్దేందర్, పడిగెల శివ ,అయ్యన్న గారి శ్రీనివాస్ మాజీ దేవరకోట డైరెక్టర్, ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# శిథిలావస్థకు చేరిన ఎంపీడీవో కార్యాలయం





**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఆగస్టు 28 :** హుజూరాబాద్ ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. సుమారు 1970లో 56 ఏళ్ల క్రితమే ఎంపీడీవో కార్యాలయాన్ని నిర్మించారు. దీన్ని ఆనాటి ప్రభుత్వ కార్యదర్శి పి వీ సుబ్రహ్మణ్యం ఐఏఎస్ ప్రారంభించినట్లు శిలఫలకం ఉంది. కార్యాలయం వెనుక అతిథి గృహం కూడా ఉంది. స్లాబ్ కూలుతోంది. శిథిలాలు కింద పడుతున్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి సందర్శకులు ఎప్పుడు వస్తుంటారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ పాలన అధికారులు, కారో బార్లు, సిబ్బంది ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడే పంచాయతీ అధికారి కూడా ఉంటారు. సుమారు 20 మంది సిబ్బంది కూడా ఇక్కడ పనిచేస్తుంటారు. మండల పరిషత్తు ఎన్నికలు జరిగితే ఎంపీటీసీలు కూడా ఇక్కడే ఉంటారు. తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తుంటారు. పాత్రికేయులు కూడా వార్త, సమాచార సేకరణకు ఇక్కడికి వస్తారు. సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈ కార్యాలయం నుండి అమలవుతాయి. కార్యాలయం పురాతన మైనది కావడంతో, శిథిలావస్థకు చేరడంతో ఇక్కడికి వచ్చేందుకు సందర్శకులు అధికారులు సిబ్బంది భయపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పుడు ఉన్న శిథిలావస్థకు చేరిన ఎంపీడీవో కార్యాలయాన్ని కూల్చివేసి ఇదే స్థలంలో కొత్త కార్యాలయ నిర్మాణం ఆధునిక పద్ధతిలో అన్ని హంగులతో, సమావేశ మందిరం తో సహా నిర్మించాల్సి ఉంది. ప్రభుత్వం ఇందుకు నిధులు మంజూరు చేయాలని ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది కోరుతున్నారు.


# హుజరాబాద్‌లో వీహెచ్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 28 :** మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాటసమితి ఆవిర్భవ దినోత్సవం ఎమ్మార్పీఎస్ హుజురాబాద్ మండల ఇంచార్జ్ ఎర్ర ఆదిత్య వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ రాచపల్లి ఓదెలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జెండా ఆవిష్కరణ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మోలుగురి యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు క్రాంతి మాదిగ జెండా చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇంచార్జ్ మంద రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ 2007 ఆగస్టు 28న విహెచ్పిఎస్ స్థాపించి వికలాంగులకు రక్షణ, ప్రభుత్వం పథకాలలో రిజర్వేషన్, రాజకీయ రిజర్వేషన్. పెన్షన్ పెంపు మొదలగు హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని, ఆయన పోరాట ఫలితంగా వికలాంగుల కు ఆత్మ గౌరవం.. విశ్వాసం. 4000 రూపాయలు పెన్షన్ వస్తున్నాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పింఛన్ రూ 4 వేల నుండి రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడం వికలాంగుల ను మోసం చేయడమేనని విమర్శించారు. ఇక నైనా ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ. 6 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచంద్రం మాదిగ, రాష్ట్ర నాయకులు మరపల్లి శ్రీనివాస్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, ఎం ఇ ఎఫ్ నాయకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ తడకమళ్ల శేఖర్ తెలంగాణ రాములు, మండల గ్రామశాఖ నాయకులు కొంకటి రమేష్, పుల్ల అనిల్, కనుకం రాజేందర్, తునికి రమేష్, తిప్పారపు భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతంను

## ఆచరించిన మహిళలు





**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగస్టు, 28 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సందర్భంగా మహిళలు తమ ఇళ్లలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఇళ్లను శుభ్ర పరిచి,పూజా మండపాలను ప్రత్యేకంగా అలంకరించి, వరలక్ష్మీదేవిని ప్రతిష్ఠించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వాయిమాలతో ఇచ్చిపుచ్చుకున్నారు.మహా సాంప్రదాయబద్దంగా కలశ స్థాపన,అమ్మవారికి పుష్పాలంకరణ, వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి కుటుంబ సభ్యుల ఆరోగ్యం,ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. మహిళలు ముత్తైదువులను పిలిచి వాయినాలు అందజేసి,అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం వల్ల కుటుంబంలో సిరిసంపదలు, సౌభాగ్యం, శాంతి నెలకొంటాయని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంగా ఇళ్లన్నీ భక్తి వాతావరణంతో కళకళలాడాయి.

### భూముల రీ సర్వే

## పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల ఆగస్టు 28 :** బోయినపల్లి మండలం కొత్తపేటలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటున్నారో పరిశీలించి.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాయలో ఉద్యోగులు పడవద్దు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగులు బిఆర్ఎస్ పార్టీ మాయలో పడవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరించిందని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు మాయమాటలను ఉద్యోగులు నమ్మ వద్దని హితవు పలికారు నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా డిఏలు పిఆర్సి పక్కన పెట్టి పోరాటం చేసిన ఉద్యోగులపై కక్ష పెంచి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు మరిచిపోవద్దన్నారు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని బిఆర్ఎస్ పార్టీ ఈరోజు నీతిమాటలు మాట్లాడుతుందని అన్నారు కనీసం 1 తేదీన జీతాలు ఇవ్వని బిఆర్ఎస్ గత ప్రభుత్వం ఉద్యోగుల కోసం పోరాటం చేస్తున్నట్లు మొసలి కన్నీరు కార్చడం అవివేకం అన్నారు కనీసం ఉద్యోగులకు మాట్లాడే స్వేచ్ఛను కూడా ఇవ్వనటువంటి బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఉద్యోగుల పక్షాన మాట్లాడుతుండడం ఎంతవరకు సమంజసం అన్నారు ఏ ఒక్క ఉద్యోగి అయినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడితే కేసులపాలై ఉద్యోగం నుండి తొలగించినంత పనిచేశారని అన్నారు విద్యార్థులు కానీ ఉద్యోగులు కానీ బిఆర్ఎస్ పార్టీ మాయమాటలకు ప్రలోభాలు చెందవద్దని హితవు పలికారు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ లోనే ఉద్యోగుల హక్కులు కాపాడబడతాయని అన్నారు ఉద్యోగస్తులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి మెండే శ్రీనివాస్ గంట బుచ్చ గౌడ్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌ను పరామర్శించిన కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగష్టు 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం మామ నన్నే సాబ్ గురువారం మృతిచెందగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పరామర్శించారు రెండు రోజుల క్రితం గుండెపోటుతో ఎల్లారెడ్డిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ తండ్రి నన్నే సాబ్ గుండెపోటుతో అకాల మరణం చెందారు కుమారులైన దస్తగిరి ఎస్.కె సమ్మద్ ఎస్కే యూసఫ్ లను పరామర్శించారు అదేవిధంగా అక్కపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మందాటి దేవేందర్ యాదవ్ తల్లి రాం బాయ్ నాలుగు రోజుల క్రితం మృతి చెందగా వీరి కుటుంబాన్ని కూడా పరామర్శించారు అలాగే రాగట్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపురం నరేందర్ తండ్రి సిరిపురం మల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించడం జరిగింది. వీరి వెంట మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి దత్తాద్రిగౌడ్ షేక్ సాహెబ్ మేడిపల్లి దేవానందం మర్రి శ్రీనివాసరెడ్డి. భాస్కర్ ముక్క శంకర్ లింగం గౌడ్ తిరుపతి సిరిపురం మహేందర్ రాములు సురేందర్ రవి సంజీవరెడ్డి వెంకటేష్ మూర్తి పద్మా రెడ్డి తదితరులున్నారు.



# శివ పరాశక్తి పీఠంలో ఘనంగా గోపూజలు

## -రాఖీ పౌర్ణమి వేడుకలు



**చురుకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 28 :** ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 28: శ్రావణ పౌర్ణమి, రాఖీ పౌర్ణమి, శ్రావణ శుక్రవారం పర్వదినాలను పురస్కరించు కొని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంలో శుక్రవారం ఘనంగా గోపూజలు నిర్వహించారు.పీఠంలోని గోవులను పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ, ఆయన సతీమణి పద్మ దంపతులు పసుపు, కుంకుమ, గంధం సమర్పించి, నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గొల్లపల్లికి చెందిన పురోహితులు, జర్నలిస్టు బుగ్గ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచర్ల పరశురాములు, దేవరాజు, మారవేణి రంజిత్‌తో పాటు బొప్పాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని గోవులకు పూజలు చేశారు. అనంతరం భక్తులు గోవులకు పచ్చగడ్డి, శనగలు, బెల్లం, అరటిపండ్లు తదితర ఆహార పదార్థాలను అందించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ మాట్లాడుతూ గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గోవు ముక్కోటి దేవతలకు ప్రతీకగా భావిస్తారని, ప్రతి హిందువు గోవులను పూజించాలని, ప్రతి ఇంట్లో గోవు ఉండేలా చూడాలని సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, గ్రామాల ప్రజలతో పాటు ప్రపంచ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, విశ్వశాంతిని కాంక్షిస్తూ పీఠంలో గోపూజ నిర్వహించినట్లు తెలిపారు.

**రాఖీ పౌర్ణమి వేడుకలు**

శివ పరాశక్తి పీఠంలో రాఖీ పౌర్ణమి వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. కామారెడ్డికి చెందిన మహిళా భక్తురాలు సుధారాణి పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీకి రాఖీ కట్టారు. అలాగే పీఠాధిపతి సతీమణి పద్మ తన తమ్ముడు జవహర్ రాజుకు రాఖీ కట్టి సోదర ప్రేమానురాగాలను చాటుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.



## ఘనంగా నూతన యజ్ఞోపవీత ధారణం (జంధ్యాల పౌర్ణమి) వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 28 :** ఘనంగా జంధ్యాల పూర్ణిమ శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బ్రాహ్మణులు, ఆర్యవైశ్యుల తో పాటు వివిధ వర్గాలకు చెందినవారు పౌర్ణమి సందర్భంగా శుక్రవారం యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని వారి ఇళ్లలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ రోజున పాత జంధ్యాన్ని విసర్జించి, మంత్రోచ్చారణల మధ్య కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించడం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆచారం ప్రధానంగా బ్రాహ్మణులు గాయత్రి మాతకు పూజలు నిర్వహించి యజ్ఞోపవీత ధారణ, హోమం, ఉపాకర్మ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజున నూతన యజ్ఞోపవీతాలతో పాటు, రాఖీ పౌర్ణమి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గత ఏడాది ఉపనయనం చేసుకున్న బ్రాహ్మణులు వైదిక మంత్రాలతో శ్రావణి సందర్భంగా మౌంజీ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర, సోదరి సౌభ్రాతృత్వాన్ని తెలియి చేసేందుకు ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

## వృక్ష రక్షాబంధన్‌తో పర్యావరణ పరిరక్షణకు పిలుపు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 28 :** “ ప్రకృతి మిత్ర “ ఎన్ జిఓ, నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో గండి రామన్న అర్బన్ పార్క్, చించోలి నందు “వృక్ష రక్షాబంధన్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని ఎకో-ఫ్రెండ్లీ రాఖీలను కదంబ వృక్షాలు మరియు రాఖీ తీగలతో స్వయంగా తయారు చేసి, ప్రకృతి ప్రేమికులు, పార్క్ సందర్శకులతో చెట్లకు రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా చెట్లను సోదర సోదరీ బంధానికి ప్రతీకగా భావిస్తూ, వాటి సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. నజీర్ ఖాన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సారంగాపూర్, వృక్షమిత్ర సంఘం సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ మధు, రమణారెడ్డి, సిద్ధూ, స్వదేశ్ పరికిపండ్ల, అశోక్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘంలో జంజిరాల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 28 :** బీర్ పూర్ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘభవనంలో జంజిరాల పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కుల సంఘ సభ్యులకు జంజిరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాయత్రి మాతకు, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సామల గంగాధర్,సభ్యులు చెట్పెల్లి సత్యనారాయణ,రమేష్,తిరుపతి,గణేష్,శ్రీధర్, లచ్చన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు...

# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలోని తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మించనున్న పాఠశాల పనులను శుక్రవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రధాన ఉద్దేశ్యం పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి,భోజనం,క్రీడలు, నైపుణ్యాభివృద్ధిని ఒకే ప్రాంగణంలో అందించడమన్నారు. ఈ స్కూల్‌లో 2500మంది విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, హాస్టల్, లైబ్రరీ, ల్యాబ్స్, కంప్యూటర్, క్రీడా సౌకర్యాలు ఉంటాయన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం,అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగిత్యాలకు ఈ పాఠశాల మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్, మాజీ జెడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి, పెండెం రాములు, మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి, తహసీల్దార్ షాదబ్ హకీం, ఏఈలు శశి, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. శ్రీవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్ల స్వామిరెడ్డి,శీలం సురేందర్, పోనిశెట్టి మహేశ్, నాయకులు సామల రాజశేఖర్ పాల్గొన్నారు.

# సాంప్రదాయ బద్దంగా రక్షాబంధన్ వేడుకలు

**- రాఖీలు కట్టుకుని అనుబంధాన్ని చాటుకున్న తోబుట్టువులు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములారాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, అమ్మక్కపేట, ఎర్రాపూర్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్, కోజన్ కొత్తూర్ గ్రామాల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు రాఖీలు కట్టుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుతూ మంగళహారతి ఇచ్చి, అక్షతలు వేసి దేవుడిని ప్రార్థించారు. సోదరులు తమ సోదరీమణులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాఖీలు కట్టుకుని మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు.



**గల్ఫ్ దేశాల్లోనూ రక్షాబంధన్ సందడి...**

ప్రవాస భారతీయులు సైతం గల్ఫ్ దేశాలతో పాటు దుబాయ్, అబుదాబి, మస్కట్, ఒమన్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. స్వదేశం నుంచి పంపించిన రాఖీలను పరస్పరం కట్టుకుని అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ స్వదేశంలోని కుటుంబ సభ్యుల ప్రేమానురాగాలను గుర్తు చేసుకుంటూ రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.







అన్నాచెల్లెళ్ల అనుబంధానికి

# ప్రతీక రక్షాబంధన్



**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 28 :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన మద్ది వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం అక్కడ సోదరీమణులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఆప్యాయత మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రక్షాబంధన్ మన సంస్కృతి, కుటుంబ విలువలను ప్రతిబింబించే పవిత్ర పండుగ అని అన్నారు. జిల్లా ప్రజలందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐల్నేని ఆనందరావు, చల్ గల్ సర్పంచ్ జున్ను రాజేందర్, నాయకులు పడిగేల గంగారెడ్డి, చెట్లపెల్లి సత్యం, బాలే చందు, యాళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.